# 'తెలుగు జ్యోతి' ప్రగతి 1984-2009

***- భావరాజు భారతి***

జనవరి 1984 సంవత్సరములో తెలుగుకళా సమితి, తెలుగుజ్యోతి జంటగా పుట్టి, జంటగా పెరిగాయి. ఈ జంట 2009వ సంవత్సరములో రజతోత్సవము జరుపుకుంటున్నాయి. తెలుగుకళాసమితి సమావేశాలలో తెలుగుజ్యోతి గురించి మాట్లాడటము, తెలుగుజ్యోతిలో మన తెలుగుకళాసమితి వేడుకల గురించి రాయటము పరిపాటు. అమెరికా, కెనడా, ఇండియా, ఇంగ్లండ్, జర్మని, ఆస్ట్రేలియా దేశాలలో మన పత్రిక మన్ననలందుకుంది. 1984లో కొందరు ప్రవాసాంధ్రులు "తెలుగుకళా సమితి" స్థాపించి, శ్రీజొన్నాడ రామకృష్ణ గారిని మొదటి అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. అదే సమయంలో "తెలుగు జ్యోతి" మాస పత్రికకు శ్రీ కిడాంబి రఘునాథ్ గారిని సంపాదకులుగా ఎన్నుకొన్నారు. శ్రీ రఘునాథ్గారి సంపాదకీయంలో తెలుగుజ్యోతి 100వ సంచిక ఏప్రిల్ 1992లో ప్రత్యేక సంచికగా వెలసింది. ఆసందర్భంలో, మరొక ఆకర్షణ తెలుగుజ్యోతి 100 ముఖచిత్రాల ప్రదర్శన.

యావజ్జీవ సంపాదుకులుగా శ్రీ రఘునాథ్గారు జనవరి 1984 నుండి అక్టోబర్ 2003 దాకా తెలుగు జ్యోతిని అత్యంత శ్రద్ధతో ప్రచురించారు. అక్టోబరు 25, 2003న శ్రీ రఘునాథ్గారి అకాల అస్తమయ వార్త తెలుగు వారందరికీ అత్యంత విషాద కరమయిన వార్త. తరువాత కొద్దిరోజులలోనే, నవంబర్ 2003 నుంచి శ్రీ భావరాజు (పరబ్రహ్మ మూర్తిగారు సంపాదకులుగా తెలుగుజ్యోతి ప్రచురణ బాధ్యతను తీసుకున్నారు.

జనవరి 1984లో మొదటి తెలుగు జ్యోతి సగం సైజ్ (5 1/2" X 8 1/2") లో రఘునాథ్గారి చేతి వ్రాతలో వెలువడింది. ఫిబ్రవరి నెలనుండి పూర్తి సైజ్ (8 1/2"X11") లో ప్రచురించబడుతోంది. మాస పత్రికగా తెలుగుజ్యోతి జనవరి 1984 నుండి జూలై 1998 దాకా రఘునాథ్గారు సభ్యులందరికి అందించారు. ఆర్థిక ఇబ్బందులవల్ల ఆగస్ట్/సెప్టెంబర్ 1998నుండి ద్వైమాసపత్రికగా మారింది తెలుగు జ్యోతి.

కథలు, పద్యాలు, గేయాలు, వ్యాసాలు, నాటకాలు, జోక్స్, కార్టునులు, మరెన్నో శీర్షికలు మాత్రమే కాకుండా తెలుగు కళా సమితి సభ్యులు వారికుటుంబ వార్తలు, సమితి కార్యక్రమాల ఆహ్వాన పత్రికలు, కార్యక్రమం జరిగాక సమీక్ష, ఇవన్నీ ప్రతి నెలా పాఠకులకి అందేవి పత్రిక ద్వారా. "మా మాట"లో కి.ర. ప్రతి నెల ముఖ్యాంశాలని పరిచయం చేసేవారు.

1984నుండి నవంబర్ 1991దాకా తెలుగుజ్యోతి సంపాదకవర్గంతో బాటు, తంగిరాల లక్ష్మీనారాయణ, కె.వి.ర్.చారి, మహేష్ సలాది, గుత్తికొండ రవీంద్రనాథ్, అమ్మనమంచి రామమోహన్, భావరాజు పరబ్రహ్మమూర్తి మరెందరో కలంతో వ్రాసి పత్రిక ప్రచురించేవారు. ఇవేకాక కొన్ని ప్రత్యేక కథలు, జోక్స్, కార్టూన్స్ పునర్ముద్రితమయ్యేవి. ఇవి "ఆంధ్రజ్యోతి" సౌజన్యంతో, మన తెలుగుకళాసమితి ఆధ్వర్యంలో పోటీలలో గెలిచిన కథలు, జోక్స్, కార్టూన్స్. ఈవిధంగా ఇండియా రచనలు ప్రవాసాంధ్రులకి మన తెలుగు జ్యోతి ద్వారా చదివే అవకాశం కల్పించడమయింది.

జనవరి 1984లో చేతివ్రాతతో 16 పేజీలతో మొదలయిన మన తెలుగుజ్యోతి, ఆగస్ట్ 1989కి, 40 పేజీలుకి పెరిగి, నవంబర్ 1991లో కంప్యూటర్ యుగానికి మారడమే కాకుండా మరిన్ని మలుపులు తిరిగింది, ఎన్నో ఉల్లాసపరచే శీర్షికలతో మరింత మనోరంజకంగా తయారయింది.

**తెలుగుజ్యోతి ప్రత్యేక సంచికలు:**

**ఏప్రిల్ 1992** తెలుగుజ్యోతి **నూరవ సంచికగా** వెలువడింది. శ్రీకిడాంబి రఘునాథ్ గారి సంపాదకీయం లో 70పేజీల పత్రిక శ్రీబాపుగారు వేసిన ముఖచిత్రం తో పాటు, ప్రత్యేక వ్యాసాలు, కథలు, పద్యాలతో పలువురి శుభాకాంక్షలు, ప్రశంసలను అందుకుంది. మనం గర్వించదగ్గ పత్రికనిపించింది.

**నవంబర్ 1992** తెలుగుజ్యోతి **మహాకవి గురజాడ అప్పారావు** వర్ధంతి సందర్భములో ప్రత్యేక సంచికగా వచ్చింది. ఈ పత్రికలో యుగకర్త గురజాడ గురించి, వారి రచనల గురించి రాసిన వ్యాఖ్యలు, వ్యాసాలు చెప్పుకోదగ్గవి.

**జనవరి 1995** తెలుగుజ్యోతి 'ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఒక ఉజ్వల ప్రయోగమార్గాన్ని నడిపించిన చలం' అనే వాక్యంతో **శ్రీగుడిపాటి వెంకటచలం** స్కెచ్ అట్టమీద బొమ్మగా ఈ సంచిక ప్రచురించారు. సగం పత్రిక చలంగారి గురించి, వారి రచనలగురించిన

వ్యాసాలతో నిండింది.

**అక్టోబర్ 1995** తెలుగుజ్యోతి **కీ.శే. అడవి బాపిరాజుగారి శతజయంతి** ప్రత్యేక సంచిక. శ్రీ పెమ్మరాజు వేణుగోపాలరావుగారు అడవి బాపిరాజుగారి గురించి, వారి రచనలు శశికళ, లచ్చిమి, కొన్ని గేయాలను చర్చించారు. బుద్ధవరపు కామరాజుగారు, బాపిరాజుగారి మరికొన్ని రచనలే కాకుండా, వారి చిత్రకళని వర్ణించారు.

**ఫిబ్రవరి 1996** తెలుగుజ్యోతి వైణిక సార్వ భౌముడు **చిట్టిబాబు**కి అంకితమయింది. వారి అకాల మరణవార్త అంతకుముందే తెలిసింది. సంగీతమూర్తికి నివాళిగా ఈ సంచికలో కొన్ని రచనలున్నాయి.

**ఫిబ్రవరి - మార్చ్ 2001** తెలుగుజ్యోతి, పద్మశ్రీ గ్రహీత, **శ్రీ యస్. వి. రామారావుగారి**ని అభినందిస్తూ వెలువడిన ప్రత్యేక సంచిక. వీరి గురించి శ్రీమతి శారదాపూర్ణ శొంఠి "చిత్రశిల్పి - పద్మశ్రీ యస్.వి. రామారావు"అన్న వ్యాసంలో రామారావుగారిని ప్రముఖ చిత్రకళాకారుడుగానే కాకుండా గొప్ప రచయితగా కూడా శ్లాఘించారు.

**డిశెంబర్ 2003లో శ్రీ కిడాంబి రఘునాథ్‌గారి** స్మృతి చిహ్నంగా ప్రత్యేక సంచిక ప్రచురించారు తెలుగు కళాసమితి కార్యవర్గం. రఘునాథ్‌గారిని తలుచుకుంటూ మిత్రులు రాసిన వ్యాసాలు,మాటలు,ఫొటోలు, ఒక ప్రక్క సంతాపాన్ని వెలిబుచ్చుతున్నా, మరొకప్రక్క రఘునాథ్ గారి గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం.

**నవంబర్-డిశెంబర్ 2004** తెలుగుజ్యోతి మన తెలుగు కళాసమితి మొదటి అధ్యక్షులు, మన సమితి పురోగతికి శ్రమ పడిన **డా. జొన్నాడ రామకృష్ణగారికి** అంకితం చేశారు. వారి కుటుంబం, స్నేహితుల జ్ఞాపకాలు, ఫొటోలు ఈ సంచిక ప్రత్యేకత.

**ఏప్రిల్ 2008 "సర్వధారి" ఉగాదికి ప్రత్యేక తెలుగుజ్యోతి** సంచిక. 122 పేజీల పత్రిక. **"ప్రేమ"** అనే శీర్షిక నిచ్చి, పద్యాలు, గేయాలు, వ్యాసాలు, కథలలో పోటీలు జరిపారు. పోటీలో నెగ్గిన రచనలతో ఎంతో మనోరంజకంగా తయారు చేశారు ఈ పత్రికని సంపాదకవర్గం. శ్రీబాపుగారి సత్యభామ-కృష్ణుల రంగు రంగుల బొమ్మతో సంచిక మరింత అందంగా తయారయింది.

**నవంబర్-డిశెంబర్ 2008** తెలుగుజ్యోతి "పద కవితాపితామహుడు"గా పేరు మోసిన **శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుని** 600వ జన్మదిన సందర్భంగా ప్రత్యేక సంచిక. అన్నమయ్య చరిత్ర, సంకీర్తనల గురించిన వ్యాసాలు చదువగలరు.

**తెలుగు జ్యోతి 1984-2009 వరకు తరచు వచ్చిన శీర్షికలు:**

**ఈక్రింద పేర్కొన్నవారిలో కొందరు ఏ జాబితాలో ఉన్నా, ఇతర శీర్షికలలో (పద్యాలు, గేయాలు, వ్యాసాలు, కథలు) కూడా మనకు పరిచితులే.**

**In English:**

**20 Questions and Answers:** June 1984 - December 1998, K.V. Rao, Lakshmi Rao, Prabha Maruvada and Bharati Kalasapudi compiled 20 general knowledge questions with answers posted on a different page in the same issue.

**Health**: Venkateswara Rao Vemuri wrote a series of articles that had facts, concerns and advice for better health.

**Raja Lakshmi Foundation awards:** Telugu Jyoti covered the awards and the biographies of the award recipients.

**Matrimonial Service** for TFAS members and their families.

**Religion:** A series of articles on Hindu religion by Venkat Kanumalla.

**Financial advice:** By Dama Venkaiah with sound advise for financial stability.

**Youth:** Articles were written by**,** Ushasree Kidambi, Rajita Bhavaraju,Vasudha Bhavaraju, Sailaja Sastry, Anupama Kattoju, Lalitha Kattoju, Sagarika Koka, Vivek Angara to name a few...

**Word puzzles:** Anupama Kattoju

**Step in the Right Direction:** During April 1993 - October 1994 the center four pages of Telugu Jyoti in color were handled by the youth about their issues growing up in America.

**Food for Thought:** In 1997 Murty Bhavaraju wrote articles dealing with issues of our community.

**English Writers:** Bulusu Lakshman, Sai Sivananda Tunuguntla, Aruna Dasika, K. Markandeswara Rao, P.S.Rao, Siva Jonnada, Madhavi Bhavaraju to name a few...

**తెలుగుజ్యోతిలో కొంతకాలం ప్రతి సంచికలో వచ్చిన శీర్షికలు - రచయితలు :**

**సంగీతము**: రాణీ అంబారావు, ద్వారం వి.జె. లక్ష్మి తెలుగులో రాసిన వ్యాసాలు.

**వంటా-వార్పూ**: అలివేలుమంగాశాస్త్రి, బంగారు సరోజినీదేవి, సుబ్బలక్ష్మి, పరిణం లక్ష్మి ఎస్. రావు,

కృష్ణవేణి పెంటా మొదలగువారు.

**గళ్ళనుడికట్టు:** బంగారు సరోజినిదేవి, బాబు ఎస్. బంగారు.

**హైదరాబాదు లేఖ:** జూన్ 1992 - డిశెంబర్ 1999 వరకు ప్రతి నెల హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ వార్తలు, డా. ముదిగొండ శివప్రసాద్.

**అమెరికా ఇల్లాలి ముచ్చట్లు:** కిరణ్మయి... ఈ రచయిత మరెవరోకాదు, కిడాంబి రఘునాథ్‌గారు. జనవరి 2005 నుంచి, ఇదే శీర్షికతో దశిక శ్యామలాదేవి కూడా రాస్తున్నారు.

**అమెరికాలో...:** ప్రవాసాంధ్రుల జీవితం, సమస్యలు, సలహాలు, డా. పరిణం శ్రీనివాసరావు గారు రాసిన వ్యాసాలు.

**మెఱుపులు:** గత 12 సంవత్సరాలుగా వేమూరి వెంకటరామనాథంగారి వ్యాసాలు చదువుతున్నాము.

**అనువాదాలు:** పెమ్మరాజు వేణుగోపాలరావుగారు (పి.వి.జి.) మన తెలుగు మహాకవుల పద్యాలు, కవితలని ఇంగ్లీషులో అనువదించారు.

**ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు:** జనవరి 1997 - జూన్ 1998, కల్లూరి శ్యామల 15మంది కవుల గురించిన వ్యాసాలు.

**ఆరుద్ర:** డిశెంబర్1991-అక్టోబర్1992, "ఆరుద్ర, సాహిత్యమే జీవితము-జీవితమే సాహిత్యము..." 5 ప్రత్యేక వ్యాసాలు. రాసినది పార్వతి పొన్నలూరి.

**అమెరికాలో తెలుగువారు, తెలుగుతనం, తెలుగుభాష:** వేమూరి వేంకటేశ్వరరావు, గవరసాన సత్యనారాయణ, కిడాంబి రఘునాథ్, జి. వి. ర్. కె. శర్మ.

**కుంటిప్రశ్నలు - కొంటెసమాధానాలు:** మల్లాది వేంకటకృష్ణమూర్తి.

**ముఖాముఖీ:** కొందరు ప్రముఖాంధ్రులతో పరిచయం... చలనచిత్ర నటులు - కైకాల సత్య నారాయణ, మురళీమోహన్, జమున, చలనచిత్ర కవి - శ్రీ వేటూరి సుందరరామమూర్తి, గాయని - పి.సుశీల, ఫెమినిస్ట్ కార్యకర్త - మల్లాదిసుబ్బమ్మ, న్యూజెర్సీ ఎసెంబ్లీమన్ - ఉపేంద్ర చివుకుల.

ఇవేకాక.......

**తెలుగుజ్యోతికి తరచు రచనలు పంపిన రచయితలు**

**పద్యాలు:** దూశి ధర్మారావు, ఆచార్య తిరుమల రామచంద్ర, శేషం సుప్రసన్నాచార్యులు, ఈశ్వర వేణు గోపాల్, అట్లూరి అన్నపూర్ణ, వేమూరి వేంకటరామనాథం, సీయస్సీ మురళి, కనకారావ్ సలాది, శ్రీనగేష్, మల్లాది రామచంద్రశాస్త్రి, ఇందిర, పి.వి.జి. (పెమ్మరాజు వేణు గోపాలరావు ), కల్పన చామర్తి, చలపతి మానికొండ, పిప్పళ్ళ సూర్యప్రకాశరావు, అధికార్ల రామలింగస్వామి, మంత్రవాది శ్రీరామమూర్తి, నాగలక్ష్మి కొంకపాక, జి.వి. ఆర్. కె. శర్మ, శైలజ సోమయాజుల, టి.వి.ఎస్.ఆర్. క్షీర సాగర్, ప్రసాద్ దొండపాటి, శాంతి శారదా పూర్ణ, తమ్మినేని యదుకులభూషణ్, కాశీనాధుని మహేశ్వర ప్రసాద్, వైదేహి శశిధర్, విన్నకోట రవిశంకర్, చిలుముల శాంతికుమార్, గుళ్ళపల్లి లక్ష్మీకమలమ్మ, గురజాడ సత్యకుమారి, ఉప్పల అప్పలరాజు, టి.ఎస్. లక్ష్మీ మోహన్, సుదర్శన్ రాజ్, ఎన్.ఎస్.ఎన్. మూర్తి, ప్రసాద్ తుములూరి, వకుళాభరణం లలిత, డొక్కా రామభద్ర రావు, సాయిలక్ష్మి, మోహన్ వల్లభజోస్యుల, వేణు దశిగి, దివాకర్ పేరి, శోభ చెరుకూరి, రమ్య, విస్సావజ్ఝల ప్రభాకర్, సుప్రభ, నారాయణస్వామి, ఏడెం మస్తాన్ రెడ్డి, చల్లా సత్యవతి, సత్యం మందపాటి, రాచకొండ నరసింహశర్మ, సూర్యప్రకాశరావు కొలగొట్ల, కనుమూరి రాజ్యలక్ష్మి, లక్ష్మి కటికలపూడి, దోర్నాదుల సుబ్బమ్మ, మూర్తి రామకృష్ణశాస్త్రి, భమిడిపాటి కామేశ్వరి, బొల్లోజు బాబా, తదితరులు...

**నాటకాలు:** మరువాడ రాజేశ్వరరావు, దశిక శ్యామల, సాయిలక్షి, తమ్మర శేషగిరిరావు, ఓగేటి ఇందిరాదేవి.

**వ్యాసాలు:** రాధికాశాస్త్రి, గుత్తికొండ రవీంద్రనాథ్, నందివాడ పుతలీబాయి, మద్రావ్, వేమూరి వేంకట రామనాథం, కూనపులి వెంకటచలపతి శర్మ, పార్వతి పొన్నలూరి, రత్నం చిత్తూరి, వేమూరి వేంకటేశ్వరరావు, కామేశ్వర పావనరాం, భావరాజు పరబ్రహ్మమూర్తి, కనక ప్రసాద్, వేమూరి వేంకటేశ్వరరావు, విశ్వనాధ అచ్యుత దేవరాయలు, కలశపూడి శ్రీనివాసరావు, జనని కృష్ణ, జి. గురునాధం, రామారావు పులవర్తి, ఎం.ఎస్. ప్రకాశరావు, కృష్ణకిషోర్ ధారా, ఖండేహాల్ వేంకటరావు, యేలూరి పాటి ఆంజనేయులు, తోటకూర అప్పారాయవర్మ, అపర్ణ యేలూరిపాటి, ఎన్.నారాయణస్వామి, సాయిబ్రహ్మానందం గొర్తి, మొదలగువారు...

**కథలు:** కొమరవోలు సరోజ, నందివాడ పుతలీ బాయి, బంగారు సరోజినిదేవి, వంగూరి చిట్టెన్‌రాజు, అలివేలుమంగాశాస్త్రి, రాధికాశాస్త్రి, తాడికొండ శివ

కుమారశర్మ, గొర్తి ఉమాదేవి, లీల, పూడిపెద్ది శేషశర్మ, రావిపూడి, విజయశ్రీ, కొవ్వలి జ్యోతి, సుదర్శన్ రాజ్, పార్వతి పొన్నలూరి, బేతనపల్లి బోస్, వసుంధరాదేవి కలశపూడి, ప్రభ అత్రేయ, ఎం.ఎస్. ప్రకాశరావు, తెన్నేటి సుధ, విజయలక్ష్మి రామకృష్ణన్, పాలకూర సీతాలత, యర్రగుంట్ల రఘునాథరావు, సత్యవాడ (ఓగేటి ) ఇందిరాదేవి, ఆచార్య కోటా సుందరరామశర్మ, పిప్పళ్ళ సూర్యప్రకాశరావు, నందం రామారావు, చాగంటి సోమయాజులు, వడ్లమాని పద్మావతి, దేవరకొండ శ్రీనివాసరావు, శశి, రాధిక నోరి, చలసాని ప్రసాద్, సాయికార్తీక్, సుధేష్ణరెడ్డి, శ్రీనివాస్ ఫణికుమార్ డొక్కా, శ్రీనాథ్ జొన్నవిత్తుల, నిడదవోలు మాలతి, సత్యం మందపాటి, కె. సర్వమంగళదేవి, ఉప్పల అనంతసుధాకర్, ఎస్.ఆర్. కొల్లూరి, ఇందిర మాలెంపాటి, కాశీనాధుని రాధ, చింతపల్లి గిరిజాశంకర్, మంగళ కందూర్ ... ఎందరో మరెందరో

**చిత్రకారులు:** బాపు, తురగా చలం, కృష్ణ వేమూరి, నాని, తాడికొండ శివకుమారశర్మ, గంగాధరం, మహేష్ సలాది, భారతి భావరాజు, రమ్య, మాధవి కాశీనాధుని, కిరణ్ జవ్వాజి, భమిడిపాటి కామేశ్వరి, ఇత్యాదులు...

**ఇండియా రచయితలు:** ఆరుద్ర, డా. సి.నారాయణ రెడ్డి, ప్రయాగ రామకృష్ణ, వి.ఎ.కె. రంగారావు, కె. రామలక్ష్మి, బి.వి.పట్టాభిరాం, మాడుగుల నాగఫణిశర్మ, తెన్నేటి సుధ, పప్పు వేణుగోపాలరావు, పాలగుమ్మి పద్మరాజు, తిరుమల రామచంద్ర, శ్రీహర్ష, పురాణం సీత, రాచకొండ విశ్వనాథశాస్త్రి, మల్లాది రామచంద్రశాస్త్రి, వక్కలంక పద్మావతి, మల్లాది సుబ్బమ్మ, సద్గురు శివానందమూర్తి,ముక్తేవి భారతి, ధనికొండ వేంకటేశ్వరి, రాజ్యలక్ష్మి రంగారావు, రావి కొండలరావు, మల్లాది మంగతాయారు, మాడుగుల భాస్కరశర్మ, శేషం సుప్రసన్నాచార్యులు, దూపాటి శేషకుమారాచార్యులు, వాణిశ్రీ, కొండేపూడి సుబ్బారావు, ఓల్గా, కల్వకుంట రఘునాథాచార్యులు, ఇలా మరెందరో ప్రముఖ రచయితల రచనలు చదివాము ఈ౨౫ సంవత్సరాలలో.

**చివరగా...**

నాకు తెలుగు టైప్ చెయ్యడం నేర్పినది రఘునాథ్ గారు. సెప్టెంబర్ ౧౯౯౨ తెలుగుజ్యోతికి మొదటి సారిగా కొవ్వలి జ్యోతిగారు రాసిన కథ "హేపీ బర్త్ డే", వినాయకచవితి కథ పూర్తిగా టైప్ చేశాను. ఆనెల తెలుగుజ్యోతి చేతికందగానే నాకెంతో సంతోషమేసింది నాటైపింగ్ చూడగానే. తరువాత కొన్ని స్సంవత్సరాలు హైదరాబాదు లేఖ, మెఱుపులు, కొన్ని కథలు, పద్యాలు, వ్యాసాలు కంప్యూటర్ ద్వారా తెలుగుజ్యోతి ప్రచురణకి సహాయం చేశానన్న తృప్తి ఎప్పటికీ వుంది. ఇంత విలువైన అవకాశమిచ్చిన రఘునాథ్‌గారిని ఎప్పటికీ మరువలేను.

(జనవరి ౧౯౮౪ నుంచి జనవరి ౨౦౦౯ దాకా వచ్చిన సుమారు ౨౨౫ తెలుగుజ్యోతి పత్రికలని చదివి చిన్న వ్యాసంగా రాయడం బహు క్లిష్టమైన పని. ఎంతో మెళకువతో ఈ వ్యాసంలో రచయితలని, వారి రచనలని గుర్తించడానికి ప్రయత్నించాను. నా వలన ఈ వ్యాసంలో కొందరు తెలుగుజ్యోతి రచయితుల పేర్లు మరచిన క్షమించండి.) .

